## క్లుప్తంగా

### కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



నయీంనగర్: విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు మంగళవారం చేపట్టనున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సకల జనుల సమ్మెలు చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు పిలుపునిచ్చిన తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్, ఇతేహద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్‌లకు నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ సారయ్య, అడ్లూరి పద్మ, ఒంటేరు చక్రి, వెంకటేష్, రఘు, అర్జున్, రజిత తదితరులు పాల్గొన్నారు.

### అధికారిపై చర్య తీసుకోవాలి



వరంగల్: అక్రమాలు, వేధింపులకు పాల్పడుతున్న వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్, ఏబీఎస్‌ఎఫ్ నాయకులు మంద నరేష్, ల్యాదెళ్ల శరత్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ కలెక్టరేట్ ఎదుట రెండు సంఘాల నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ డబ్ల్యూఓ అక్రమాలపై నెలరోజుల క్రితం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాట్సప్‌లో ఫిర్యాదు చేయగా, యాక్షన్ తీసుకుంటామని చెప్పి 25రోజులు గడిచినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. కార్యక్రమంలో నాయకులు బొట్ల నరేష్, సాయి, ప్రశాంత్, రాకేష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక సేవ అలవర్చుకోవాలి



హన్మకొండ: సామాజిక సేవ ప్రతీఒక్కరు అలవర్చుకోవాలని జనగామ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రాంరెడ్డి, హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మీడియా ఆఫీసర్ అశోక్ రెడ్డి సూచించారు. హనుమకొండ గోపాల్‌పూర్‌లోని భువనేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు మోత్కూరి రాము అధ్యక్షతన భువనేశ్వరి చారిటబుల్ ట్రస్టు సమావేశం ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా రాంరెడ్డి, అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ముగ్గురు వ్యక్తులు ముందుకు వచ్చి చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ కుటుంబానికి, పేద విద్యార్థి హాస్టల్ ఫీజుకు విరాళం అందించారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి చప్పిడి పద్మజ, కోశాధికారి గుండవరం విధుమౌళి, అతిథులు హరిగోపాల్ శర్మ, వద్దిరాజు దీపక్, బ్రహ్మణపల్లి మధుశర్మ, దేవులపల్లి వాణి, అప్పాల రవిందర్, అంబటి నర్సయ్య, జనార్దన్ రెడ్డి, శ్యాంసుందర్ రావు, సారంగచారి తదితరులు పాల్గొన్నారు.

### 'మార్కెట్‌లో అక్రమాలు'



వరంగల్: ఏనుమాములలో వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి డిమాండ్ చేశారు. ఈమేరకు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో రైతులను నిలువు దోపిడీ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. 21నుంచి 49 కిలోల లోపు ఉన్న మిర్చి బస్తాలనే మార్కెట్‌కు తీసుకురావాలని నిర్ణయించడం సరికాదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు అశోక్, గొర్రె మొగిళి, శివరాత్రి కుమార్, ఎలకంటి కుమారస్వామి, కదారి సురేష్ పాల్గొన్నారు.

### రెండు పార్టీల కుట్రలు

కాజీపేట: బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఒకే తాటిపై ప్రయాణం చేస్తూ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఎదగకుండా కుట్రలు పన్నుతున్నాయని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి విమర్శించారు. కాజీపేట పట్టణంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే వ్యాగన్ తయారీ కేంద్రం, పీఓహెచ్ పరిశ్రమ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం 10ఎకరాల స్థలం ఇవ్వకుండా తాత్సారం చేయడం వెనుక ఉన్న అర్థం ఏమిటో అధికార పార్టీ నాయకులు ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

# పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ రాధ



మడికొండ: మాట్లాడుతున్న హెచ్‌ఎం మల్లారెడ్డి



రాంపూర్ ఎంపీపీఎస్‌లో..

కాజీపేట అర్బన్: పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని సమగ్ర శిక్షా, హనుమకొండ కమ్యూనిటీ కోఆర్డినేటర్ బోయినపల్లి రాధ తెలిపారు. కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా రాధ హాజరై మాట్లాడారు. ప్రతీనెల మూడవ శనివారం రోజున మాత్రమే కాకుండా తరచూ పాఠశాలకు తల్లిదండ్రులు విచ్చేయాలని సూచించారు. ఉపాధ్యాయులతో తమ పిల్లల విద్యాభ్యాసంతో పాటు క్రీడా విషయాలను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు రాజగోపాల్, సుమలత, హేమ, ప్రభాకర్, సురేందర్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

**వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్త**

మడికొండ: వేసవి సెలవుల్లో విద్యార్థులను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని మడికొండలోని మండల పరిషత్ హెచ్‌ఎం మల్లారెడ్డి సూచించారు. చివరి పనిదినం సందర్భంగా పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మల్లారెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. జూన్ 12వ తేదీన పాఠశాలకు విద్యార్థులను పంపించాలని కోరారు. అనంతరం, విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోమల్‌రెడ్డి, మన్నె చంద్రయ్య, రమేష్, రాజేశ్వరి, అరుణ, హైమావతి, కమల, రమాదేవి, ఎస్‌ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ**

మడికొండ: రాంపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం చివరి పనిదినం సందర్భంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. అనంతరం, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సమ్మయ్య మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. జూన్ 12వ తేదీన విద్యార్థులను తిరిగి పాఠశాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, లక్ష్మి, అరుణ, స్వర్ణలత, సీఆర్పీ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కలలు కేసీఆర్‌తోనే సాకారం



లబ్ధిదారుకు పట్టా అందజేస్తున్న చీఫ్‌విప్

నయీంనగర్: పేదలు, గుడిసెవాసుల కలల సాకారం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 54వ డివిజన్ పోచమ్మకుంట జంగ భద్రయ్య కాలనీలో నిరుపేద కుటుంబాలకు చెందిన 80మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను వారివారి ఇళ్ల వద్దకు సోమవారం వెళ్లి చీఫ్‌విప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ నంబర్ 58 ద్వారా పేదల కలలు నిజమయ్యాయని అన్నారు. పట్టాలు పొందిన వారికి ఇళ్ల నిర్మాణం కోసం గృహలక్ష్మి కింద రూ.3లక్షలు ఇస్తామని వివరించారు. త్వరలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 348 పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుంటి రజిత, ఆర్డీఓ వాసుచంద్ర, హనుమకొండ తహసీల్దార్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

వరంగల్: పేదల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు చిర్ర సూరి ఆరోపించారు. వరంగల్ కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ పి.ప్రావీణ్య అందజేశారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని, సొంత జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వాలు కలిసి రూ.10 లక్షలు ఇవ్వాలని, సొంత ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని సూచించారు. తెల్లరేషన్ కార్డుదారులకు 12రకాల నిత్యావసర సరుకులు, ఒకరికి 10కిలోల చొప్పున సన్నబియ్యం రేషన్‌షాపుల ద్వారా ఉచితంగా అందించాలని కోరారు.

# 'బీజేపీ విధానాలను ఎండగట్టాలి'



మాట్లాడుతున్న నాగయ్య

కాశిబుగ్గ: బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య పిలుపునిచ్చారు. ఏసీరెడ్డినగర్ రఘునాథభవన్‌లో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. అలాగే, మే డే వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి రంగయ్య, నాయకులు సింగారపు బాబు, రామస్వామి, సాగర్, యాదగిరి, బషీర్, శ్రీధర్, కుమార్ పాల్గొన్నారు.

### నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్: వరంగల్ అండర్ రైల్వేగేట్ కీర్తి బార్ వద్ద నీటి వృథాను అరికట్టేందుకు మరమ్మతులు కొనసాగుతున్నందున పలు ప్రాంతాలకు మంగళవారం నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ రామోజు శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీమాబాద్ 32, 33, 39 డివిజన్లలోని ప్రాంతాలైన భగత్‌నగర్, జ్యోతినగర్, కీర్తి బార్ వెనుక వైపు ప్రాంతాలైన మేదరివాడ, పెరుకవాడ, శాంతినగర్, లక్ష్మీనగర్, ఎస్‌ఆర్‌ఆర్‌తోట ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు.

### అల్యూమ్నీ పోస్టర్ ఆవిష్కరణ

హన్మకొండ: ఉస్మానియా యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అల్యూమ్నీ మీట్ పోస్టర్‌ను టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.గోపాల్ రావు, తదితరులు నక్కలగుట్టలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు.

# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు టీకా



ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్, డీఎంహెచ్‌ఓ

హన్మకొండ చౌరస్తా: చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని కార్పొరేటర్ చెన్నం మధు సూచించారు. 'ప్రపంచ వ్యాధి నిరోధక టీకా' వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి నుంచి కొత్తూరు వరకు సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావుతో కలిసి జెండా ఊపి ర్యాలీని కార్పొరేటర్ చెన్నం మధు ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జీఎంహెచ్ కాన్ఫరెన్స్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్‌ఎంఓ డాక్టర్ సారంగం, అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మదన్‌మోహన్‌రావు, ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీతాలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యాకూబ్‌పాషా, వైద్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

హన్మకొండ: అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఎంసీపీఐ (యూ) పొలిట్ బ్యూరో సభ్యుడు వల్లెపు ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కులో పార్టీ ఆధ్వర్యంలో పోగుల ఆగయ్య, మద్దికాయల లక్ష్మమ్మ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమ క్షేత్రంలో నేలకొరిగిన అమరవీరుల బాటలో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నీల రవిందర్, కర్ర రాజిరెడ్డి, పరికిరాల భూమయ్య, గడ్డం నాగార్జున, నాయకులు చందా యాకమ్మ, గాయి రామ్మోహన్, ఖాజాపాషా, కల్యాణి, సదానందం, లావణ్య, కోమల, అనూష, శిరీష, రమ, రాజేందర్, మొగిలి, ఇందు, సునీత వైష్ణవి, కొమ్ము రమ్మ, మణిమాల, అరుణ పాల్గొన్నారు.

# పద్మశాలీల ఐక్యతకు కృషి చేస్తా..



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న రమణ, సుధారాణి

ఖిలా వరంగల్: పద్మశాలీల సంఘం ఐక్యత, సభ్యుల సంక్షేమానికి మరింతగా కృషి చేస్తానని నూతన పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు హైదరాబాద్‌లో జాతీయ అధ్యక్షుడు కందకట్ల స్వామి అధ్యక్షతన సోమవారం జరిగిన పోపా రాష్ట్ర సమావేశంలో వరంగల్ శివనగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది శామంతుల శ్రీనివాస్ రెండోసారి పోపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్సీ ఎల్.రమణ, నగర మేయర్ గుండు సుధారాణి, గుండు ప్రభాకర్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్ వేర్వేరుగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ ప్లీనరీని విజయవంతం చేయాలి



భద్రతా ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే

కాశిబుగ్గ: బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ సిటీ మైదానంలో మంగళవారం నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ప్లీనరీని విజయవంతం చేయాలని వరంగల్ తూర్పు బీఆర్‌ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి, ఆర్టీఏ సభ్యుడు గోరంటల మనోహర్, నాయకుడు దుబ్బ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ ఓసిటీలో జరుగుతున్న ప్లీనరీ ఏర్పాట్లను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి సుమారు 6వేల మంది బీఆర్‌ఎస్ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, వస్కుల బాబు, చింతాకుల అనిల్, నాయకులు పాల్గొన్నారు.

# వ్యాగన్‌షెడ్ ఏర్పాటుపై బీజేపీ వైఖరి సరికాదు

కాజీపేట రూరల్: కాజీపేటలో రైల్వే వ్యాగన్ల పరిశ్రమలను ఏర్పాటు చేయకుండా బీజేపీ నేతలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందని మాజీ కార్పొరేటర్, బీఆర్‌ఎస్ నాయకుడు జోరిక రమేష్ అన్నారు. కాజీపేట 47వ డివిజన్ డీజిల్‌కాలనీలో సోమవారం జరిగిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యాగన్ పరిశ్రమకు కావాల్సిన 150 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మ్యూటేషన్ చేసిందని, ప్రహరీ నిర్మాణం కూడా జరిగిందని అన్నారు. ఇంకా కావాల్సిన 10ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి సిద్ధంగా ఉందని వివరించారు. వ్యాగన్ పరిశ్రమల ఏర్పాటుపై బీజేపీ నేతలు తమ ఉనికిని కాపాడుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను విమర్శిస్తున్నారని అన్నారు. సమావేశంలో స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నాయకులు దువ్వ కనకరాజు, మర్యాల కృష్ణ, గబ్బెట శ్రీనివాస్, కొండ్ర శంకర్, జెరుపోతుల వెంకన్న, ఒగ్గుల భద్రయ్య, వెంకటేశ్వర్లు, కుమార్, విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా

**వైభవంగా దర్గా ఉర్సు ఉత్సవాలు**

ఖిలా వరంగల్: కరీమాబాద్ ఉర్సు బొడ్రాయి సమీపంలోని షామీర్‌పుర్‌లో హజ్రత్ హాజీ కలంద్ర బాబా గంధం, ఉర్సు ఉత్సవాలు దర్గా అధ్యక్షుడు మహ్మద్ మాషూక్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉర్సు కరీమాబాద్ షామీర్‌పుర వీధుల్లో మతాలకు అతీతంగా నృత్యాలు, ఫకీర్ల విన్యాసాలతో సందల్ గంధం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం, దర్గా పీఠాధిపతి, అధ్యక్షుడు మాషూక్ గంధం, జెండాను ఊరేగింపుగా తీసుకొస్తుండగా ముస్లింలు ఎదురేగి మొక్కలు సమర్పించుకున్నారు. ముఖ్యఅతిథులుగా కరీమాబాద్ ఉర్సు దర్గా పీఠాధిపతులు ఉబేద్‌బాబా, నవీద్ బాబాలు హాజరై కలంద్రబాబా దర్గాకు పట్టువస్త్రాలు కప్పి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి పూలు, గంధం సమర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ, ముస్లిం మతపెద్దలు యాకూబ్ పాషా, తాజ్, దస్తగిరి, వలీబాబా, అక్బర్ పాల్గొన్నారు.


**స్థానిక ప్రజాప్రతినిధులకు పింఛన్ ఇవ్వాలి**

నయీంనగర్: మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లకు శాశ్వత గౌరవ పింఛన్ రూ.15వేలు, ఫ్యామిలీ హెల్త్ కార్డ్, ఫ్రీ బస్‌పాస్, డబుల్ బెడ్రూం ఇళ్లు, 3ఎకరాల భూమి, రూ.20లక్షల రుణం ఇవ్వాలని మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు మంచాల వెంకటస్వామి డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించడానికి సిద్ధమవుతున్నట్లు చెప్పారు. సమావేశంలో రాములు, రామస్వామి పాల్గొన్నారు.

**కాశీ విశ్వేశ్వరాలయంలో కొనసాగుతున్న పూజలు**

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో పంచమ వార్షికోత్సవ పూజలు రెండోరోజు సోమవారం కొనసాగాయి. తెల్లవారుజామున కాశీ విశ్వేశ్వరుడికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయంలోని సహస్ర లింగానికి బిల్వాలతో అభిషేకం, గణపతి రుద్ర హోమం చేశారు. ఈ సందర్భంగా భక్తులు ఆయంలో పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, పోశాలు, వెంకన్న, రవిందర్, గోపి, గుండేటి కృష్ణమూర్తి, కూరపాటి రోజా, పద్మ, అరుణ, మాధవి, సునీత, అర్చకులు రజనీకుమార్, మార్త సందీప్, శివ, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**అంజన్నకు పంచామృతాలతో అభిషేకం**



కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీమార్కెట్‌లోని అభయాంజనేయ స్వామికి ఆలయ అర్చకులు పంచామృతాలతో సోమవారం అభిషేకాలు నిర్వహించారు. దక్షిణముఖంగా కొలువై ఉన్న అభయాంజనేయస్వామికి సింధూర లేపనం, తమలపాకుల సేవ, అర్చనలను ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

**శ్వేతార్క ఆలయంలో ఆధ్యాత్మిక వేత్తకు సన్మానం**

కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక ప్రసంగం చేసిన ఆధ్యాత్మిక వేత్త కాకునూరి సూర్యనారాయణ మూర్తిని ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు రాధాకృష్ణశర్మ సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, సాయికృష్ణ శర్మ, ఆలయ వ్యాఖ్యాత శనిగరపు రాజమోహన్ పాల్గొన్నారు.

**రంగనాథస్వామి ఆలయంలో అన్నదానం**

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని రంగనాథస్వామి ఆలయంలో హనుమాన్ మాలధారులకు సోమవారం అన్నదానం చేశారు. భద్రకాళి పరపతి సంఘం అధ్యక్షుడు బాంబుల కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, చిలుపూర్ సురేష్, వంగరి సమ్మయ్య, కూరపాటి రవికుమార్, శనిగరం భాస్కర్, ఓర్సు మల్లేషం, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**భద్రకాళి కల్యాణం వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ**

వరంగల్ చౌరస్తా: భద్రకాళి, భద్రేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కల్యాణం జరుగుతుందని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, నవీన్‌కుమార్ తెలిపారు. ఈమేరకు వరంగల్ పిన్నావారి వీధిలో కల్యాణ మహోత్సవ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. గ్రేటర్ వరంగల్ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉదయం 9గంటల నుంచి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. అభిషేకాలు, కంకుమార్చాన పూజలు, పల్లకీ సేవ, అన్నప్రసాద వితరణ, సాయంత్రం గజవాహన సేవ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బుద్ద జగన్, తోట నవీన్, ప్రతినిధులు పాత నమఃశివాయ, తాటికొండ రాము, దేవా అరవింద్, కార్యక్రమ కన్వీనర్ దాచేపల్లి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

**భద్రకాళి, భద్రేశ్వరుల కల్యాణానికి తరలిరావాలి**

ఖిలా వరంగల్: ఈనెల 27న భద్రకాళి దేవస్థానం ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కులసంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న భద్రకాళి, భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాలకు తరలివచ్చి విజయవంతం చేయాలని పెరిక సంఘం ఉమ్మడి జిల్లా ప్రతినిధి దిడ్డి నరేందర్ పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ పెరకవాడలోని ప్రతాపరుద్ర ఫంక్షన్ హాల్‌లో కేయూ ప్రొఫెసర్ వడ్డే రవీందర్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో కల్యాణ, బహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రతినిధులు చింతం ప్రవీణ్‌కుమార్, సోమిశెట్టి శ్రీనివాస్, కుమారస్వామి, చుంచు కట్టమల్లు, యాదగిరి, రాధాకృష్ణ, బెడిదె వీరన్న, సంగని మల్లేశ్వర్, బొలుగొడ్డు శ్రీనివాస్, శ్రీధర్, ఈశ్వర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**యువతి అదృశ్యం**

ఖిలా వరంగల్: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధి వరంగల్ కరీమాబాద్ ఎస్‌ఆర్‌ఆర్‌తోటకు చెందిన 24 ఏళ్ల యువతి అదృశ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

**వివాహిత..**

వరంగల్ కాశికుంట ప్రాంతానికి చెందిన నలిగంటి ప్రశాంత్ భార్య నలిగంటి వాణి ఈనెల 15న అదృశ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### హ్యూమన్ రైట్స్ రాష్ట్ర పీఆర్వోగా ఆదిత్యసాయి



కాజీపేట అర్బన్: సార్క్ నేషన్స్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర పీఆర్వోగా హంటర్‌రోడ్డుకు చెందిన న్యాయవాది కొల్లూరి ఆదిత్యసాయిని నియమిస్తూ సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ ప్రశాంత్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తనను తెలంగాణ రాష్ట్ర పీర్వోగా ఎంపిక చేసిన వారికి ఆదిత్యసాయి కృతజ్ఞతలు తెలిపారు.

### బీఆర్‌ఎస్ 4వ డివిజన్ కోఆర్డినేటర్‌గా మనోహర్



హన్మకొండ చౌరస్తా: బీఆర్‌ఎస్ పార్టీ 4వ డివిజన్ కోఆర్డినేటర్‌గా పెద్దమ్మగడ్డకు చెందిన పేర్ల మనోహర్‌ను నియమించినట్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కంజర్ల మనోజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్‌ను నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు.

## ప్రకటన


ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ పర్వతం జానీ, తండ్రి: బాలయ్య, వయసు: 40 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెంబర్ 30-1-415, మడికొండ గ్రామం, కాజీపేట మండలం, హనుమకొండ జిల్లా, వాస్తవ్యులు స్థిర వ్యవసాయ భూమిని కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొని యుండగా ఈ దిగువ షెడ్యూలు దాఖల గల ఓపెన్ ప్లాట్ యొక్క సర్వే నెంబర్ 1624, విస్తీర్ణం 187.50 చదరపు గజములు గల ప్లాట్, మడికొండ గ్రామం, కాజీపేట మండలం, హనుమకొండ జిల్లా యందు కలదు. ఇట్టి భూమి శ్రీమతి ... వయసు: 69 సం॥లు, వృత్తి గృహిణి, నివాసం: ఇంటి నెంబర్: 11-29-296, M.V కాలనీ, వరంగల్, వరంగల్ జిల్లా, వాస్తవ్యులు గారు 1) శ్రీ శౌలి రెడ్డి పురుషోత్తం రెడ్డి, తండ్రి: రామచంద్ర రెడ్డి, 2) శ్రీ మతి శౌలిరెడ్డి సౌందర్య దేవి, ... గారి G.P.A ఏజంటుగా శౌలి రెడ్డి పురుషోత్తం రెడ్డి గారు మరియు 3) శ్రీ శౌలిరెడ్డి గోపాల్ రెడ్డి, తండ్రి: పురుషోత్తం రెడ్డి గారి G.P.A ఏజంటుగా శౌలి రెడ్డి పురుషోత్తం రెడ్డి ... నివాసం: ఇంటి నెంబర్ : 6-1103/46/47, ... సికింద్రాబాద్ గారి నుండి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 2043/1985, ద్వారా తేదీ: 03-10-1985, ... [illegible]

షెడ్యూలు దాఖల ఆస్తి హద్దులు: ఓపెన్ ప్లాట్ యొక్క సర్వే నెంబర్ 1624, విస్తీర్ణం 187-50 చదరపు గజములు గల ప్లాట్, మడికొండ గ్రామం, కాజీపేట మండలం, హనుమకొండ జిల్లా యందు కలది ... సర్వే నెంబర్: 1624 ... సర్వే నెంబర్ : 1624.

వివరాలకు ... 9849254827, 9949294144

Sd/- CH. AGA REDDY, B.Sc., LL.B.
Advocate Notary
Opp: NPDCL Office, Nakkalagutta,
Dt: 24-04-2023. Hanamkonda. Cell: 9490380382

# బీఈడీ కళాశాల గుర్తింపును పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న ప్రసాద్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ బీఈడీ కోర్సు గుర్తింపును ఎన్‌సీటీఈ ఉపసంహరించుకున్న నేపథ్యంలో తిరిగి గుర్తింపును పునరుద్ధరించేలా ప్రభుత్వం చొరవ చూపాలని భారత మహాత్మాజ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ డిమాండ్ చేశారు. వరంగల్‌లో సోమవారం నిర్వహించిన వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వేదిక బాధ్యులు గుండు పూర్ణచందర్, బీఆర్‌ఎస్ నాయకుడు ఆరెల్లి రవిగౌడ్, ప్రముఖ న్యాయవాది విలాసాగరం సురేందర్ గౌడ్, ప్రముఖ న్యాయవాది బండి మొగిలి, బీసీ నాయకులు కంబాల రమేష్, కటకం సునీల్, రాపాక శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో నేడు.. రేపు

**నేడు ఆది శంకరాచార్యులు, రామానుజాచార్యుల జయంతి**

హన్మకొండ కల్చరల్: హనుమకొండ రాగన్న దర్వాజరోడ్డులోని బ్రాహ్మణవాడలో మంగళవారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన నిర్మించిన బ్రాహ్మణ భవన ప్రారంభోత్సవం జరుగుతుందని వరంగల్ జిల్లా బ్రాహ్మణ సేవాసమితి ప్రధాన కార్యదర్శి జీవీఎస్ శ్రీనివాసాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**పండితులకు సన్మానం**

ఆదిశంకరులు, రామానుజుల జయంతిని పురస్కరించుకుని హనుమకొండలోని బ్రాహ్మణ భవన్‌లో అద్వైత పండితుడు గంగు ఉపేంద్రశర్మ, విశిష్టాద్వైత పండితుడు చెరుకుపల్లి శ్రీనివాసాచార్యులను సన్మానించనున్నట్లు ధన్వంతరి సేవా సమితి అధ్యక్షుడు, కృష్ణయజుర్వేద పండితుడు విజయకుమారాచార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**బీఆర్‌ఎస్ ప్లీనరీ**

మడికొండ: వర్ధన్నపేటలోని లక్ష్మి గార్డెన్‌లో 45, 46, 64వ డివిజన్ల పరిధి బీఆర్‌ఎస్ ప్లీనరీ మంగళవారం జరగనుందని ఆయా డివిజన్ల అధ్యక్షులు తెలిపారు.

**నేడు, రేపు ఉచిత రుమటాలజీ వైద్య శిబిరం**

హన్మకొండ చౌరస్తా: ఈనెల 25, 26వ తేదీల్లో కాకాజీకాలనీలోని శ్రీఏషియన్ రుమటాలజీ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ మధుకర్ ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 99665 54455 నంబర్‌లో సంప్రదించాలన్నారు.